ఆహ్లాదం, ఆరోగ్యం.. కేరాఫ్ గ్రీన్‌బెల్ట్

డెవలప్‌మెంట్ వాచ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అభివృద్ధికి పెద్దపీట వేశారు. ఈమేరకు ఉత్తర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించారు. సీఎం జగన్ సహకారంతో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఐదేళ్లు ప్రజలతో మమేకమై సుమారు రూ.435 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగాంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ప్రజలకు ఉపయోగపడేలా ఆహ్లాదకరంగా.. అద్భుతంగా తీర్చిదిద్దారు. అందులో వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పార్కులు ఏర్పాటు చేశారు. సుమారు రూ.3.25 కోట్లతో గ్రీన్‌బెల్ట్‌ను ఆధునికీకరించారు. అందంగా తీర్చిదిద్దిన గ్రీన్‌బెల్ట్‌ను చూసి చాలా బాగుందని స్థానికులు, సందర్శకులు కితాబిస్తున్నారు.

\- సీతంపేట





25వ వార్డు సత్యం సెంటర్ వద్ద గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్



జాతీయ రహదారిలో గ్రీన్‌బెల్ట్‌కు రక్షణగా ఏర్పాటు చేసిన గ్రిల్స్



44వ వార్డు అక్కయ్యపాలెం హైవేలో బస్ బే వద్ద చిల్డ్రన్ పార్కుగా తీర్చిదిద్దిన గ్రీన్‌బెల్ట్ ప్రాంతం



14వ వార్డు హైవే కూడలి వద్ద గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో అభివృద్ధి చేసిన జెండా పార్కు

ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ



49వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం సాగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

- ఆదరించండి...అండగా ఉంటా
- 'ఉత్తర' ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు
- ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ఆదరణ

మద్రిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి విజయాన్నందించాలని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. 49వ వార్డులో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్యనగర్-1, సూర్యనగర్, మాణిక్యాంబ కాలనీ, చాకలిగెడ్డ, డీ-బ్లాక్, ఏఎస్సార్ నగర్, ఎన్జీజీవోస్ కాలనీ, నెహ్రూ, పట్టాభిరెడ్డి తోట, మసీదు వీధి ప్రాంతాల్లో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. చిన్నారులకు హై ఫైవ్ ఇస్తూ ప్రచారం సాగించారు. ప్రజలు అడుగడుగునా ఆయనకు హారతులు పట్టి స్వాగతించారు.

సీఎం జగన్‌తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని, గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా కోట్లు రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.1,500 కోట్లు పెట్టుబడులు పెట్టి ఇనార్బిట్ మాల్, రహేజా వంటి కంపెనీలు తీసుకొచ్చామని చెప్పారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ప్రజల పక్షాన నిలిచే వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, 49వ వార్డు సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



పిల్లలకు హై ఫైవ్ ఇస్తున్న కె.కె.రాజు

క్లుప్తంగా

యువత పాత్ర కీలకం



మాట్లాడుతున్న కె.కె.రాజు

సీతమ్మధార: సార్వత్రిక ఎన్నికల్లో యువత పాత్ర కీలకమని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో శనివారం రాత్రి యువతతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్య వ్యవస్థలో సంచలన నిర్ణయాలు తీసుకొని పెను మార్పులు చేశారన్నారు. విద్యతోనే ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. వాస్తవ పరిస్థితులను గ్రహించి ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఆళ్ల శివగణేష్, సునీల్, శైలేష్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి కేరళ కళాసమితి మద్దతు



మద్దతు తెలుపుతున్న కేరళ కళాసమితి సభ్యులు

మద్రిపాలెం: వైఎస్సార్‌సీపీ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్‌లకు కేరళ కళా సమితి ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. శనివారం రాత్రి బిర్లా జంక్షన్ సమీపంలోని కేరళ కళా సమితి భవనంలో సమితి సభ్యులు 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడిందని, ఎన్నికల్లో తప్పక గెలుస్తారని పేర్కొన్నారు.

రైతుబజార్‌ను సందర్శించిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్



ఆర్గానిక్ స్టాల్ సిబ్బందితో మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రశాంతి

సీతమ్మధార: నగరంలోని పలు రైతుబజార్లను శనివారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, సీఈవో పి.ప్రశాంతి సందర్శించారు. ఇందులో భాగంగా సీతమ్మధార రైతుబజార్‌లోని ఆర్గానిక్ స్టాల్‌లో వస్తువులను ఆమె పరిశీలించి సిబ్బంది బిందుతో కొద్దిసేపు చర్చించారు. వ్యాపారం ఎలా జరుగుతుందో ఆరా తీశారు. మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ ప్రశాంతితోపాటు జాయింట్ డైరెక్టర్ సుధాకర్, డీడీ ఎర్రన్న, ఏడీఎం యాసిన్, ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు, సహాయకుడు కె.సతీష్ తదితరులు ఉన్నారు.

వైభవుడికి సుప్రభాత సేవ



ఆలయ ప్రదక్షిణలో భక్తులు, అర్చకులు

మురళీనగర్: కప్పరాడ ఎన్జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయం అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో బాలభోగం, భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, సామూహిక విష్ణు సహస్రనామార్చన, రాజభోగ నివేదన జరిగాయి. మధ్యాహ్నం 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వైభవుడికి విశేష హారతులు సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జగన్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీ హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొని స్థానిక క్రీడాకారులు, కోచ్‌లను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో క్రీడల్లో ప్రోత్సాహం, క్రీడలు, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు పెరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. జగన్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించి విద్యార్థులు, యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని రూ.16.5 కోట్లతో అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆసక్తి గల క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. పిల్లలకు కరాటే, బాక్సింగ్ వంటి క్రీడల్లో శిక్షణ ఇస్తున్న కోచ్‌లను కె.కె.రాజు అభినందించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జి.వి.రవిరాజు, జేసీఎస్ కన్వీనర్ బులుసు జగదీష్, బాక్సర్ రాజు, 26వ వార్డు నాయకులు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ మీట్‌లో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

మీ సహకారంతోనే నా గెలుపు

మద్రిపాలెం: సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించడానికి అందరూ సహకరించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ముస్లింలను కోరారు. మద్రిపాలెం మసీదు కమిటీ, జాకీర్ హుస్సేన్‌నగర్ మసీద్ కమిటీల ఆధ్వర్యంలో శనివారం మద్రిపాలెం నుంచి బయలుదేరి ముస్లింలతో కలిసి ఆయన వన్‌టౌన్ ఓల్డ్ పోస్టాఫీస్ వద్ద గల సయ్యద్ విశాఖ మదీనా వలీ బాబా దర్గా వద్ద చాదర్ సమర్పించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూఖీ, షేక్ బాజ్జీ, ముస్లిం పెద్దలు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



చాదర్ సమర్పించి ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న కె.కె.రాజు

మహిళపై రౌడీషీటర్ చాకుతో దాడి

ద్వారకా పీఎస్‌లో లొంగిపోయిన సతీష్

సీతమ్మధార: ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధి వాసువానిపాలేనికి చెందిన రౌడీషీటర్ కె.సతీష్ ఓ మహిళపై చాకుతో దాడి చేసి గాయపరిచిన ఘటన ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలిలా.. ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో కె.రూప అనే మహిళ నివసిస్తోంది. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని ఒక ఇంట్లో పనిచేస్తోంది. కొద్ది రోజుల కిందట రౌడీషీటర్ కె.సతీష్‌తో రూపకు పరిచయం ఏర్పడింది. దీంతో అతడికి లక్ష రూపాయలు అప్పు ఇచ్చింది. కొద్ది రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రూప తన పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో నార్త్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతానికి రౌడీషీటర్ సతీష్ వచ్చాడు. అక్కడ ఇద్దరి మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. తన లక్ష రూపాయలు తిరిగి ఇవ్వాలని రూప డిమాండ్ చేయడంతో సతీష్ నన్నే డబ్బులు అడుగుతావా అంటూ తన వద్ద ఉన్న చాకుతో ఆమె చేతిపై, ఇతర భాగంలో పొడవడంతో గాయాలపాలైంది. సతీస్ అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న ద్వారకా సీఐ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ ధర్మేంద్ర సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం 7.30 గంటల సమయంలో ద్వారకా పోలీస్ స్టేషన్‌లో సతీష్ లొంగిపోయాడు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

క్రీడలను ప్రోత్సహిద్దాం

మురళీనగర్: విద్యార్థుల్లో శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదపడే క్రీడలను ప్రోత్సహిద్దామని అర్జున అవార్డు గ్రహీత, బాక్సింగ్ కోచ్ డాక్టర్ సీరా జయరాం పిలుపునిచ్చారు. మురళీనగర్ వాకర్స్ పార్కులో శనివారం నిర్వహించిన వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ రిఫరీ కె.సూర్యనారాయణ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడానికి వీలుగా విద్యార్థులకు సహకరిస్తానన్నారు. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి మాట్లాడుతూ చదరంగంలో బాలబాలికలకు నిర్వహించిన శిక్షణకు విశేష స్పందన లభించిందని, కోచ్ సనపల ఉమాపతికి కృతజ్ఞతలు తెలిపారు. చెస్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు కార్యదర్శి ఆర్.సత్యనాథం, డిస్ట్రిక్ట్-101 ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, క్లబ్ కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి జె.కూర్మారావు, జి.విజయలక్ష్మి, జాలీ వాకర్ ఎస్.ప్రకాశరావు, ఎస్.రామ్మోహనరావు పాల్గొన్నారు.



చెస్ పోటీల విజేతలతో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

'నా ఆస్తులు విక్రయించైనా స్టీల్‌ప్లాంట్‌ను కొంటా'

సీతమ్మధార: ఆస్తులు అమ్మైనా సరే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొంటానని, నిర్వహణ బాధ్యతలు ఇస్తే చాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ అన్నారు. ఆశీలమెట్టలోని ఫంక్షన్ హాల్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్యుమెంటరీ ప్రదర్శించి ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా కోర్టు ఆర్డర్ తెచ్చానన్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రచారం చేశానని, ఎంపీగా తనను గెలిపిస్తే పదిరత్నాలు అమలు చేస్తానని, ప్రజలు కుండ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పవన్ కల్యాణ్ తమ పార్టీలోకి వస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. నేతలు ఏసుపాదం, రవికుమార్, జ్యోతి, శ్యామ్ మాథ్యూల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేఏ పాల్

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

సీతమ్మధార/తాటిచెట్లపాలెం: నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం 26, 45, 55 వార్డుల నుంచి అనేక మంది పార్టీలో చేరారు. 26వ వార్డు చిన్నూరు, లలితానగర్, రామకృష్ణనగర్ ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీల యూత్ నాయకులు వైఎస్సార్‌సీపీ వార్డు నాయకుడు బొడ్డేటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో పార్టీలో చేరి మద్దతు తెలిపారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారికి కె.కె.రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సస్పెన్స్ బాయ్స్, మెగా బాయ్స్, కేజీఎస్ యూత్ బాయ్స్ అసోసియేషన్లకు చెందిన పవన్, అరుణ్, సారధి, ఇషాక్, వెంకటసూరి, తరుణ్, శ్రీను, విజయ్, లోకేష్, మాదేష్, వంశీ, శంకర్, శ్రీను, తోటపల్లి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, ఆళ్ల శివగణేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



26వ వార్డు నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన యూత్ నాయకులతో ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

45వ వార్డు నుంచి 200 మంది

జీవీఎంసీ 45వ వార్డుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం 80 ఫీట్ రోడ్‌లోని ఎన్నికల ప్రచార కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కె.కె.రాజు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. తారకరామానగర్, సంతోషిమాత కాలనీ, రామచంద్రనగర్, లక్ష్మీనారాయణపురం-2 ప్రాంతాల నుంచి 200 మందికి పైగా టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులతోపాటు మరికొందరు స్థానికులు కె.కె.రాజును బలపరుస్తూ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారంతా ఎన్నికల్లో శక్తివంచనలేకుండా పని చేసి మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని కె.కె.రాజు కోరారు. ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, వార్డు అధ్యక్షుడు పైడి రమణ, పార్టీ నాయకులు రాయుడు శ్రీను, హరిపట్నాయక్, ఇన్‌చార్జి ప్రవీణ్‌వర్మ, మండల అధ్యక్షులు, జేసీఎస్ మండల ఇంచార్జిలు, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, సచివాలయ గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.



కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులతో కె.కె.రాజు



టీడీపీ మహిళకు కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కె.కె.రాజు

55వ వార్డు నుంచి..

జీవీఎంసీ 55వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ మైనారిటీ సంఘ సెక్రటరీ జామి కరుణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. తాటిచెట్లపాలెం 80 ఫీట్ రోడ్‌లోని ఎన్నికల ప్రచార కార్యాలయంలో వీరికి కె.కె.రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, పార్టీ నాయకులు కె.పి.రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, బొడ్డేటి గంగామహేష్ పాల్గొన్నారు.

ప్రచార పర్వం



43వ వార్డు వెంకటేశ్వర కాలనీ, నరేంద్రనగర్ ప్రాంతాల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కె.కె.రాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ - సీతంపేట



ఉంగరం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని అక్కయ్యపాలెంలో ప్రచారం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి కోనేటి ఈశ్వర వీరభద్రాచారి - సీతంపేట



వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను గెలిపించాలని ప్రజలను కోరుతూ శనివారం 50వ వార్డు సాయిరాం నగర్ కొండవాలు ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ - మద్రిపాలెం



51వ వార్డు వుడా కాలనీ, ఏఎస్సార్ నగర్ తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కరపత్రాలు అందిస్తూ ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ - మద్రిపాలెం



49వ వార్డు కప్పరాడలో వైభవ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం ఆలయం వద్ద స్థానికులకు కరపత్రాలు అందిస్తూ గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి వడ్డీ శిరీష - మద్రిపాలెం

54వ వార్డు కంచరపాలెం రవీంద్రనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావు - కంచరపాలెం

